శ్రీరస్తు.

శ్రీగురుభ్యోనమః

పరబ్రహ్మవిలాసము.

ఈగ్రంథము గోదావరీ తీరంబున శ్రీరామలింగ క్షేత్రంబైన ఆచంట పురంబున నవతరించిన శ్రీగణ రాజా సూర్యనారాయణ పరబ్రహ్మముచే స్వయం విరచితమై భగవత్ప్రీతిగా ప్రకటింపబడుచున్నది.

మొదటి కూర్పు 500.

కాకినాడలో

జాతీయముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

ఈగ్రంథరాజము మిక్కిలిసారవంతమై సార్థక నామములో నుద్భవించుటవలన లోకంబున నూతన గ్రంథములకు శిఖామణి యనబడుచున్నది గనుక ఈయమూల్యగ్రంథమునకు విలువలేకున్నను దీనికిని రూప్యము స్వల్పక్రయ మేర్పరచబడినది.

వెల రు 1—0—0.


1920.

ఉపోద్ఘాతము.

—o—

ఇమ్మహేంద్రజాల మాయాకల్పిత బ్రహ్మాండకటాహంబైన ఈజగన్నాటకము అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన పరబ్రహ్మమునకు విలాసార్థమై వినోదింపబడుటవలన జగన్నాటకవిలాసము పరబ్రహ్మవిలాసమని చెప్పబడుచున్నది. ఈజగన్నాటకశాలయందు యెనుబదినాలుగులక్షల జీవయంత్రములుద్భవించి అనేకప్రజ్ఞావిశేషంబుల విచిత్రరూపంబులై నటించుచున్నవి. ఇట్లువినోదించుచున్న చర్మప్రతిమంబులలో వివేకవంతమైన మానవజన్మము శ్రేష్టమైయున్నది. నరనారాయణ స్వరూపంబైన యీ మానవజన్మములభించినప్పుడే, పరబ్రహ్మవిలాసమునుగ్రహించిజీవన్ముక్తినొందవలసియున్నది. ఇట్టిమానవకోటిలోనాస్తికుడు ఇహలోకకామిపరలోకకామినిష్కామిముముక్షువు అభ్యాసిఆరూఢుడుఅనిసప్తవిధమాఁబద్ధభేదములు గలిగియుం

డును; ఇట్టిమానవజన్మములో నాస్తికుడుగాక ఇహలోకభోగములనుగోరక నిష్కాములై ఆత్మాతుర ముముక్షుత్వముగలిగి బ్రహ్మవిద్యనభ్యసించి వర బ్రహ్మవిలాసమును గ్రహించినవారే సంపూర్ణ వివేకులని చెప్పబడుచున్నది. కాబట్టి లోకంబున వివేక వైరాగ్య సంపూర్ణులయిన బుద్ధిమంతులు యీ మోక్ష గ్రంథమునందు వివరించిన జగత్సృష్టి వైచిత్ర్యమును, బ్రహ్మవిద్యాప్రభావమును మోక్షసామ్రాజ్య వైభవమును గ్రహించి వర బ్రహ్మస్వరూపులై బ్రహ్మానందసుఖమనుభవింతురుగాక! మోక్షలక్ష్మి నిజభక్తులనువరించుగాక!



శ్రీరస్తు.

శ్రీగురుభ్యోనమః.

పరబ్రహ్మవిలాసము.

జీవోత్పత్తిప్రకరణము: జగత్సృష్టివైచిత్ర్యము.

శ్లో. కృష్ణాయ ప్రాణనాథాయ। బుద్ధివృత్తిప్రదాయినే। నిత్యప్రబోధ పూర్ణాయ। భక్తిగమ్యాయతేనమః॥

అనగా ఏపరమాత్ముడు విశ్వమయుడై ప్రకాశించుచుండునో ఎవడు సర్వప్రాణులను రక్షించుచుండునో యెవడు రామకృష్ణరూపంబుల నవతరించి జగద్గురువై తనస్వరూపజ్ఞానము జీవుల కుపదేశించెనో యెవడు సర్వజీవులకు బుద్ధివృత్తులను గలిగించునో యెవడు నిజభక్తులకు బుద్ధిసాక్షియైగనుపించునో ఎవడు తనభక్తులను తనయందైక్యమునొందించునో అటువంటి శ్రీకృష్ణ

పరబ్రహ్మమూర్తిని ఇష్టదైవముగా ప్రార్థించి యీ గ్రంథప్రారంభము చేయుబడుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ స్వయంప్రకాశమానాయ। నిర్గుణాయగుణాత్మనే। సచ్చిదానంద రూపాయ। మహ్యమేవ నమోనమః॥

అనగా అకల్పితస్వయంవ్యక్తుడైనఆదిపరబ్రహ్మమొక్కడే ప్రతిశరీరములోను సగుణబ్రహ్మమై నేనునేనని పలుకుచుండుటవలన, ఈదేహధారియైననేను బహ్మవిద్యాప్రభావమువలన పరబ్రహ్మవిలాసమును గ్రహించి సచ్చిదానంద పరబ్రహ్మము నేనైప్రకాశించుటవలన నిర్గుణపరబ్రహ్మమైన నాస్వరూపమునకు నేనే నమస్కరించి పరబ్రహ్మవిలాసమును ప్రకటించుచున్నాడను.

శ్లో॥ యస్యామిదంకల్పితమింద్రజాలం। చరాచరంభాతి మనోవిలాసం। సచ్చిత్సుఖైకం। జగదేకరూపం। సాకాశికాహం నిజబోధరూపం॥

అనగా ఈచరాచరప్రపంచముసర్వము ఏపర బ్రహ్మమునందు మాయవలన కల్పితమయియిం ద్రజాలమువలెఉన్నవస్తువు లేనట్లును, లేనివస్తువు ఉన్నట్లును అజ్ఞానదృష్టికి మనోరంజకముగా న గుపించుచున్నదో ఏపరబ్రహ్మ మొక్కడే సర్వ ప్రపంచము దానై వెలయుచుండునో జ్ఞానస్వరూ పమయిన యాపరబ్రహ్మమే నేనగుటవలన జగ త్సృష్టివైచిత్ర్యమైన మాయాబ్రహ్మవిలాసమును సగుణబ్రహ్మమై ప్రకటించుచున్నాడను.

శ్లో॥ స్వయంవ్యక్తంస్వయం వ్యాప్తం । స్వ యంజ్యోతిస్స్వయప్రభా। స్వయంవేద్యంస్వయం బోధ్యం । సచ్చిదానందమద్వయం॥

అనగానిర్గుణపరబ్రహ్మమైననేను ఈజగత్సృష్టికి, పూర్వమే కేవల పరంజ్యోతిస్స్వరూపమైసూర్యునివ లె ప్రకాశింపుచుసర్వత్రావ్యాపించిసర్వపరిపూ ర్ణమై అఖండసచ్చిదానందసముద్రమైఎప్పుడును ఏకరీతిని వెలయుచున్నాడను. అట్టినాయందనాది

మూలప్రకృతికైన అనంతశక్తి సంకల్పరూపమై జనించి అండపిండ బ్రహ్మాండస్వరూపంబైన జీవేశ్వరజగత్తులను గల్పించుచున్నది. జగత్తనగా స్థావరజంగమరూపంబైన వివిధప్రపంచ నాటకశాల. ఇట్టి జగన్నాటకశాలయందు యెనుబదినాలుగులక్షలు జాతిభేదంబులుగల జీవయంత్రంబులు స్త్రీపురుషరూపంబులై నటించుచున్నవి. అట్టి ప్రతిజీవ యంత్రములోను పరబ్రహ్మమైన నేనంతర్యామినై అహంస్ఫూర్తి జ్ఞానముచే ప్రకాశించుటవలన జడంబులైన జీవయంత్రములు చలించుచున్నవి. ఇట్లు సర్వజీవ యంత్రంబులలోను పరబ్రహ్మమైన నేను ప్రత్యక్షమైనేను నేనని పలుకుచుండినను జగద్భ్రమమైన మాయనన్నావరించుటచేత నేనెవ్వరికిని గనుపించకున్నాడను. అందువలన పరబ్రహ్మవిలాసము బ్రహ్మాదులకైనను తెలియనేరక మాయావిలాసమని తోచబడుచుండును. ఇట్టి మాయావిలాసమును తెలు

యుటకు జగత్సృష్టియందు ఒక జీవయంత్రమును
విచారించిన సర్వజీవయంత్రముల మర్మము నెఱి
లియబడుచున్నది. జీవయంత్రమనగా పంచభూత
నిర్మితంబైన శరీరంబును, దానియందు పంచప్రా
ణంబులును, దానిలో దశేంద్రియంబులును, అం
దులో అంతఃకరణంబులును, ఒకదానిలో నొకటి
గడియారపు యంత్రంబువలె ఇమిడియుండునది;
అట్టి జీవయంత్రములో అఖండవ్యక్తియైన పర
మాత్మ అంతర్యామియై ప్రకాశించునది పిపీలి
కాదిబ్రహ్మపర్యంతము సర్వజీవయంత్రంబులు
ను ఇదేప్రకారము సృజింపబడుచుండును. ఇట్లు
సృజింపబడిన జీవజంతువులలో గొప్పదైన గజం
బునకు శరీరంబు స్థూలంబగుటవలన ఇంద్రి
యంబులును, ప్రాణంబులును, అంతఃకరణం
బులును, అంతర్యామియును ఒకదానిలో నొ
కటి ఇమిడియుండుట ఆశ్చర్యముకాదు. అతిసూ
క్ష్మమైన జీవజంతువునకు దేహమే అణుమాత్ర

మైనచో ఆ దేహమందు పంచప్రాణంబు లిమిడి యుంచుటయెంత చిత్రము! దానిలోదశేంద్రియం బులమరియుండుటయెంత విచిత్రము! అందులో అంతఃకరణంబులణగి యుండుట యెంతాశ్చర ము! ఇన్నింటితో నంతర్యామియైపరమాత్మ ప్ర కాశించుటయెంతద్భుతము! ఇట్లుస్థూలసూక్ష్మరూ పంబులైన జీవయంత్రంబులలో ప్రాణేంద్రియాం తఃకరణంబులను అతిచాతుర్యముగా సమరించి జగదింద్రజాలము నాడించుచున్న నాయనంతశ క్తి మహాత్వము పరబ్రహ్మమైననాకుదక్క బ్ర హ్మదులయినను యెరుగజాలరు. ఇట్టిజీవజంతువు లలో పిపీలికమునకు దివ్యజ్ఞానంబును, కుక్కుటము నకు కాలజ్ఞానంబును, భృంగమునకు సృష్టిజ్ఞానము ను, శునకంబునకు పూర్వజ్ఞానంబును, మనుష్యు నకు వివేకజ్ఞానంబును ఇట్లనేక జంతువుల యం దనేకప్రజ్ఞాతత్వంబులు గలిగి యుండినను ప రబ్రహ్మవిలాసమును గ్రహించు మానవపిపే

కశక్తి నాతనివలనంగానవచ్చును. ఇట్లు మాయాశ్రితంబులైన సర్వజీవయాత్రంబులలోను పరబ్రహ్మమైననేనొక్కఁడనే అంతర్యామినై జీవరూపంబున నటించుచున్నానని జగత్సృష్టియైచిత్రము నేనేయెఱుఁగుచున్నాఁడను, గాని జగన్నిర్మాణశక్తియుఁ నామాయాలప్రకృతి నన్నుఁ యెఱుఁగనేరదు.

మరియును జీవుండనఁగా మాయవలనకల్పితమయినవాఁడా, లేక పరబ్రహ్మమే స్వరూపముయినవాఁడా అనివిచారించిన.

శ్లో॥ ఏతస్మాత్ప్రభుమివేంద్రజాలమపరం। యద్గర్భవాసేస్థితం రేతశ్చేతతి హస్తమస్తకపదప్రోద్భూతనానాంకురం। పర్యాయేణశిశుత్వయౌవనజరావేషైరనేకైర్వృతం। పశ్యత్యత్తి శృణోతిజిఘ్రతి యథాగచ్ఛత్యథాగచ్ఛతి॥ అనునట్లు జీవుండను వాఁడు దేహము వలెనే మాయాకల్పితుండై సమైలదేహముతోనే మృతమయిపోవుటవలన యితనికి పుణ్యపాపంబులును పూర్వోత్తరజన్మంబులును

లేకపోవును. అట్లుగాక అకల్పితస్వయంబ్రహ్మ
మే జీవుడైనయెడల జన్మకర్మంబులు పరబ్రహ్మ
మునకే సంభవించుచున్నవి. గావున జీవసృష్టి
యనగా ఇంద్రజాలకుడు తనమంత్రశక్తివలనలే
నివస్తువును జూపించియున్నవస్తువు నదృశ్యముచే
యునట్లు ప్రకృతిపురుషసంయోగంబున పురు
షవీర్యంబు స్త్రీగర్భంబున ప్రవేశించి అండంబై
ఆయండంబు పిండంబై క్రమంబున సర్వాంగంబు
లతో మూర్తీభవించి లోకంబున జన్మించుట
యు అనంతరంబున బాల్యయౌవన కౌమారంబు
లచే విజృంభించి సకలవిద్యలను గ్రహించి సర్వ
భోగంబులనుభవించి వార్ధక్యంబున యీ జీ
వుండు దేహముతో క్షీణించి తుదకు మాయజీవుం
డు మాయదేహముతో మటుమాయమైపోవుటవ
లన, జీవేశ్వరజగత్తులు పరబ్రహ్మమైననాయం
దు మాయవలన కల్పితమని స్పష్టమగుచున్నది.
ఇట్లు మాయాకల్పితమైన ప్రతిశరీరములోను నాసం
కల్పశక్తి అహంవృత్తి రూపమై జనించి ఇంద్రియ
ములలో గలసి దేహరూపమై స్త్రీపురుషరూపం
బులచే క్రీడించుచు జగన్నాటకము సల్పుచుండు

ను. ఇట్లు ప్రతిదినము నాసంకల్పశక్తి అహంవృత్తి రూపమై స్వప్నముగ జనించి జాగ్రత్తలో వ్యాపించి విషయసుఖంబులననుభవించి మరల సుషుప్తిలో నాయందే లయించుచున్నది. ఈప్రకారము నామూలప్రకృతి అహంవృత్తి రూపమై ప్రతిదినము నాయందే జనించి లయించుచుండగా అహంవృత్తికి సాక్షియైన నేను జ్ఞప్తిరూపుండని యెరుంగక అహంవృత్తితో గలసి దేహభావంబున జీవభ్రాంతినిపొందుచున్నాడను- ఇవ్విధంబున పరబ్రహ్మమైననేను జీవభ్రాంతిచే అనేకజన్మంబు లెత్తుచు జననమరణసముద్రంబున మునుగుచున్నానని భ్రమించి కొంతకాలంబునకు బహుపుణ్యవిశేషంబున బ్రహ్మవిద్యలభించి తత్ప్రభావంబున ఈదేహాదిప్రపంచముసర్వము ఇంద్రజాలమువలెనే పరబ్రహ్మమైన నాయందు నాసంకల్పశక్తివలననే జనించి లయించుచున్నదని నేను గ్రహించుచున్నాడను.

ఇట్లు మాయావిలాసంబైన యీజగత్సృష్టివైచిత్రమును గ్రహించిననాకు పరబ్రహ్మవి

లాసమంతయును ప్రత్యక్షముగా గనుపించుచు న్నది.

కాబట్టి లోకంబున సంపూర్ణ వివేకుల యిన ముముక్షువులు ఈజగదింద్రజాలమాయావి లాసమును బ్రహ్మవిద్యాప్రభావంబుచే గ్రహింపవలయునని తాత్పర్యము.

జీవోత్పత్తి ప్రకరణము సమాప్తము.

———



శ్రీరస్తు

పరబ్రహ్మవిలాసము:

ఆత్మజ్ఞానప్రకరణము.

బ్రహ్మవిద్యాప్రభావము.

శ్లో॥ స్నాతంతేనసమస్తతీర్థనిచయే దత్తాంమహీమండలం । విప్రేభ్యఃపితృదేవతాః స్వర్గగాస్సర్వేశ్చసంతర్పితాః॥ జప్తామంత్రసహస్రకోటిరమునా తీవ్రంచ ధాసంతపః । యస్యబ్రహ్మవిచారణేక్షణమపి ప్రాప్నోతి ధైర్యంమనః॥

అనగా దేహధారియైనజీవుండు లోకంబున సకలపుణ్యతీర్థములయందుస్నానముచేసినను ఈభూమిమండలము దానముచేసినను సకలదేవతలనుతృప్తిచేసినను సప్తకోటిమహామంత్రములను జపించినను ఉగ్రమయినతపస్సుచేసినను ఈ

ణమాత్రములో బ్రహ్మవిచారణచే జీవన్ముక్తినొందుటవలన లోకంబునబ్రహ్మవిద్య సద్యోముక్తిప్రదమైనదనియు బ్రహ్మవిద్యలేకుండిన బ్రహ్మాదులకైనను మోక్షముసిద్ధింపదనియు కల్పవృక్షమువలె జీవులను మోక్షసామ్రాజ్యము నొందంచుచున్న బ్రహ్మవిద్యాప్రభావము బ్రహ్మాదులకైననుదెలియశక్యముగాదనియు బ్రహ్మవిద్యాప్రభావమువలననే పరబ్రహ్మవిలాసము తెలియవలసినదనియు తాత్పర్యము.

శ్లో॥ శ్లోకార్ధేనప్రవక్ష్యామి । యదుక్తం గ్రంథకోటిభిః । బ్రహ్మసత్యం జగన్మిథ్యా । జీవో బ్రహ్మైవ కేవలం॥

అనగా బ్రహ్మవిద్యయందలిసారాంశము విచారించిన జీవుడెబ్రహ్మమని బ్రహ్మమేసత్యమని జగత్తేమాయయని మాయేమిథ్యయని తెలియబడుచున్నది. గనుక దేహధారియైనజీవుండుబ్రహ్మవిద్యయందలిసారాంశములను గ్రహించిఆత్మజ్ఞానమువలన జీవన్ముక్తినొందవలెను. అందుకు

ఆత్మజ్ఞానసాధనములైనయీ యాఖ్యాయికలు వి వరింపబడుచున్నవి.

బ్రహ్మము ప్రకృతి ఈశ్వరుడు జీవుడు కర్మ అకర్మ జ్ఞానము అజ్ఞానము సుఖము దుఃఖము స్వర్గము నరకము బంధము మోక్షము అను యీ ముఖ్యాంశములనువిమర్శించినజీవుని నిజరూపము తెలియబడుచున్నది. అదెట్లంటె.

సత్యము జ్ఞానము ఆనందము యీలక్షణములుగల వస్తువె పరబ్రహ్మమని చెప్పబడుచున్నది.

ఆపరబ్రహ్మమునకు సంకల్ప రూపమై యున్న చిచ్ఛక్తియె ప్రకృతి.

తనసంకల్పశక్తితోగూడి జగత్తును సృజించి తానంతర్యామియైనప్రకాశించువాడె ఈశ్వరుడు.

అంతర్యామియైన తానుదేహముతానని భ్రమించువాడె జీవుడు.

సర్వాంతర్యామియైన బ్రహ్మమే బ్రహ్మ విష్ణు రుద్రుడు యింద్రుడు సూర్యుడు చంద్రుడు యముడు సురలు అసురలు నరులు పిశాచములు పశుపక్షిక్రిమికీటకాదులు సర్వరూపంబులును తానై ప్రకాశించుచున్నాడు.

ఇట్లు దేహధారియైన జీవుడు ఇంద్రియములచే చేయబడుకార్యములు ఆత్మయం దారోపించి తానుకర్తనని చేయునదే కర్మ

తానకర్తయై నిష్కామత్వంబున చేయునదే అకర్మ

సర్వాంతర్యామియైన బ్రహ్మమే తనస్వరూపమని బ్రహ్మానుభవము పొందియుండునదే ఆత్మజ్ఞానము

ఏకమైనబ్రహ్మమందు నానావిధ నామరూపభేదములు కల్పించెడు లోకజ్ఞానమె అజ్ఞానము.

సచ్చిదానందబ్రహ్మమె తనస్వరూపంబని గ్రహించి బ్రహ్మానందమనుభవించునదే మోక్షసుఖము.

పరబ్రహ్మమైన, తనకంటె అన్యమైన సంసారచింతయేదుఃఖము, సజ్జనగోష్ఠియె స్వర్గము దారాపుత్రసంసారసంగమె ప్రత్యక్షనరకము నిస్సంకల్పమైన ఆత్మకుసంకల్పమె ప్రతిబంధము సర్వసాక్షియై యేసంకల్పము లేకుండుటయే మోక్షము.

దేహేంద్రియాదులకంటె విలక్షణ సచ్చిదానందనిత్యముక్తమై యున్నబ్రహ్మస్థానమె పరమపదము. యిదేజీవులకు విజయావము.

ఇట్లు నిర్ణయింపబడిన బ్రహ్మజ్ఞానాంశములను గ్రహించిన జీవుండు బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి అనున్యాయంబున బ్రహ్మము తానైనందున

శ్లో॥ సంకల్పమాత్రకలనేవ జగత్సమగ్రం సంకల్పమాత్రకలనేవ జగద్విలాసః। సంకల్పమాత్రమిదముత్సృజనిర్వికల్ప। మాశ్రిత్యమామక పదంపరిపాలయామి.

అనునట్లుపరబ్రహ్మమైన నాసంకల్పా[illegible] వల్ల

ననే జగత్సృష్టియు నాసంయోగమువలనజగద్వి
లాసము, నావియోగమువలన జగత్ప్రళయమును
నాయందెజరుగుచున్నవని స్పష్టపడినందున జగ
త్కల్పనాశక్తియైన నామూలప్రకృతి నింతటి
తో విసర్జించి మోక్షసామ్రాజ్యపట్టాభిషిక్తుం
డనై పరబ్రహ్మ విలాసంబైన మోక్షసామ్రా
జ్యవైభవంబనుభవింపుచు బ్రహ్మవిద్యాప్రభా
వంబును వర్ణింపుచూ ఆత్మజ్ఞానమును ధృఢప
రచుకొనుచున్నాను.

శ్లో॥ నాహంమనుష్యో నచదేవయక్షో నబ్రా
హ్మణక్షత్రియవైశ్య శూద్రాః నబ్రహ్మచారీన
గృహీ వనస్థోభిక్షుర్నచాహం నిజబోధరూపః
అనగా యీబ్రహ్మవిద్యా ప్రభావమువలన నా
స్వరూపజ్ఞానము నాకు గలిగినందున దేహధారి
నైన నేను కేవలజ్ఞానస్వరూపుడనుగాని దేవతను
మనుష్యుడను బ్రాహ్మణుడను క్షత్రియుడను
బ్రహ్మచారిని గృహస్థుడను మొదలైన మా
యాకల్పితనామరూపములు గలవాడను గాను

డున నానిజస్వరూపమును ఆత్మబోధచే మరల నేనె విమర్శించుచున్నాడను.

శ్రుతి॥ తమేవభాన్తమనుభాతిసర్వం తస్యభాసా సర్వమిదంవిభాతి అనగాయీనామరూప ప్రపంచము యేపరంజ్యోతిప్రకాశమువలన తెలియబడుచున్నదో యేపరంజ్యోతిస్వరూపము సర్వభూతముల కంతర్యామియై వెలుగుచున్నదో ఆపరంజ్యోతియె పరబ్రహ్మమని ఆపరబ్రహ్మమె నాస్వరూపమని నిశ్చయించి నాస్వరూపము నుబోధచేతనె గ్రహించుచున్నాడను యేసచ్చిదానందపరబ్రహ్మము జగన్మూర్తియైయుండెనో యేసచ్చిదానందవిగ్రహుడు ప్రతిజీవయంత్రము లోనుండి నేను నేనని పలుకుచుండునో ఆబ్రహ్మమెనేను.

పిపీలికాదిబ్రహ్మపర్యంతముగలపర్వజీవయంత్రములను పసూత్రాత్మ నడపించుచుండునో ఆజగత్సాక్షియెనేను.

ఎవడుసర్వజ్ఞుడో సర్వస్వరూపుడో ప్రకృతి

పురుషస్వాభావుడో ఆనందమయుడో అనంత సుగుణములుగలవాడో మోహాదికుడో యింద్రియముల కగోచరుడో భోగ్యభోక్తృ స్వరూపుడో అట్టి పరిపూర్ణుడనే నేను.

ఏవస్తువుకంటె వేరైనవస్తువులేదో యెవడు జగద్రూపుడయినను తానుసాక్షియై విలక్షణముగానుండునో యెవడు యింద్రియవిషయములకంటె వేరైనజ్ఞానస్వరూపుడో అట్టి సర్వజ్ఞుడనే నేను.


ఏకాంతభక్తులైన అంతర్ముఖులు యేపరమాత్ముని తమహృదయమందునిల్పుకొని నిరంతరము భక్తిప్రపత్తులతో సేవింపుచు పులకాంకిత శరీరులై తనువుమరచి తన్మయత్వము జెందుచున్నారో ఆ పరమాత్మనేనేను.

శ్లో॥ అజ్ఞానాదేవసంసారో। జ్ఞానాదేవ విముచ్యతే। జ్ఞానస్వరూపమేవాదా। జ్ఞానం జ్ఞేయమేక సాధనం జ్ఞాతంయేననిజంరూపం కైవల్యం పరమం పదంఅనగా ఈ దేహధారియైన జీవుండయి

ట్లు ఆత్మజ్ఞానమువలన జననమరణ సంసారమును విడచి పరబ్రహ్మమైన తననిజరూపమును గ్రహించునదె పరమపద విదేహకైవల్యమని తాత్పర్యము.

ఆత్మజ్ఞానప్రకరణము.

సమాప్తము.



శ్రీరస్తు.

పరబ్రహ్మవిలాసము.

జీవన్ముక్తి ప్రకరణము.

మోక్షసామ్రాజ్యవైభవము.

లోకంబున మానవకోటిలో నూరుకోట్ల కొకానొకడు అనంతకోటిజన్మముల పుణ్యవిశేషంబున ఈశ్వరానుగ్రహబలంబున మోక్షాసక్తుఁడగుచుండును. అట్టివాఁడు సర్వ విషయాజ్ఞానసముద్రమును హనుమంతునివలె అనాయాసంబున తరించి శుద్ధాత్ముఁడై అఖండానందైకరసుండైన తన ఆత్మను సచ్చిదానందపరబ్రహ్మమని దర్శించుచున్నాఁడు అదియే మోక్షసామ్రాజ్యమహాలక్ష్మీవైభవంబని చెప్పఁబడును లోకంబున సకలసామ్రాజ్యవైభవంబులలోను మోక్షసామ్రాజ్యవైభవంబు శ్రేష్ఠమైనది.

బ్రహ్మాదిదేవతలకైనను మోక్షసామ్రాజ్య వైభవంబుమహాదులభంబు ఎంతప్రజ్ఞావంతులకైనను మోక్షప్రకటాక్షంబు కలుగనేరదు సాధనసంపన్నులై సర్వభోగనంతుష్టులైన సర్వసంగపరిత్యాగులనుగాని మోక్షలక్ష్మివరించనేరదు బ్రహ్మవిద్యాస్వరూపిణియయిన ముక్తికాంతతోన భోగించువాడు కేవల పరబ్రహ్మమూర్తిగాని అవిద్యా పరవశుండైన జీవుండు గాడు. అట్టిమహాత్ములకు పునరావృత్తిరహితశాశ్వతవిదేహకైవల్యములతమవ్వదేహమందే సిద్ధించుచున్నవి.

జీవన్ముక్తియనగా ఈదేహస్థమైన ఆత్మయే. అశరీరమైన పరబ్రహ్మమనియు ఆపరబ్రహ్మమే ఆత్మయనియుతత్వవిచారణచేసమరసైక్యము నెరిగి సకలసంకల్పములనువిడచి సర్వప్రపంచము మరచి ర్వము తానైయున్న వస్తువు తానై కేవల సాక్షిమాత్రమైయుండుటయే జీవన్ముక్తియనబడును. అట్టిజీవన్ముక్తుడు అమృతపానముచే తృప్తి

న్నాది నట్లుఆగ్రజ్ఞానావృత పావవరవశంబున నే ర్యాయునుమరచి సదానంద స్వరూపుడై సుఖించును.

శ్లో॥ హేతుసాధనసామగ్ర్యా॥ భక్తిరేవగరీయసీ॥ స్వస్వరూపానుసంధానం। భక్తిరిత్యభిధీయతే।

శ్లో॥ వైరాగ్యతైలసంపూర్ణే భక్తివర్తిసమన్వితే। ప్రబోధపూర్ణపాత్రేణ। జ్ఞప్తిదీపం విలోకయేత్।

అనగా దేహధారియైన జీవునకుబ్రహ్మము తానని పరోక్షజ్ఞానము బ్రహ్మబోధవలన గలిగినను ఏకాంతభక్తివలనగాని బ్రహ్మానుభవము గలుగ నందున ఏకాంతభక్తివలన జీవన్ముక్తిని పొందవలసియున్నది. అట్టిజీవన్ముక్తికొరకు ఆత్మబోధయను పాత్రయందు స్థిరవైరాగ్యమను తైలముంచి యేకాంతభక్తియను వత్తియమర్చి స్వరూపజ్ఞానమనుజ్యోతిని వెలిగించి ఆపరంజ్యోతిని తానుగా దర్శింపవలెనని తాత్పర్యము.

శ్రు॥ సామ్రాజ్యంభోజ్యం। స్వాత్మరాజే సుఖేర్థమే॥ అనగా స్వవివేకవైరాగ్య సంపన్నుడైన పూర్ణాధికారి స్వారాజ్యాభిషిక్తుండై బ్రహ్మానందరతిక్రీడా వినోదంబున తనముక్తికాంతతో సంభోగించునదే మోక్షసామ్రాజ్య మహాలక్ష్మీకటాక్షనిత్యమంగళ మహావైభవంబని తాత్పర్యము.

శ్లో॥ యల్లాభాన్నాపరోలాభో। యత్సౌఖ్యాన్నాపరంసుఖం యద్ జ్ఞాత్వానాపరంజ్ఞానం తద్బ్రహ్మేత్యవధారయ

అనగా లోకంబున ముముక్షువులకు ఏ మోక్షలాభమును పొందినపిమ్మట అధికమైన లాభమును పొందినపిమ్మట అధికమైనలాభము లేదో, ఏమోక్షసుఖమును పొందినపిమ్మట అధికమైన సుఖము లేదో, ఏవస్తువును తెలిసినపిమ్మట తెలియదగినవస్తువు లేదో అదే తానైనబ్రహ్మవస్తువని బ్రహ్మవిద్యాప్రభావమువలన నాకు తెలియబడినందున పరబ్రహ్మవిలాసంబయిన నా మోక్షసామ్రాజ్యవైభవంబును లోకంబున

నిజభక్తులకు సులభముగా తెలియబడునట్లు పర
బ్రహ్మమైన నేను అశరీరుండనయ్యును యీశ
రీరంబులోఁగూడి పరబ్రహ్మ రహస్యమంతయును
ప్రకటించుచున్నాఁడను.

శ్లో॥ అహంనిర్వికల్పీ । నిరాకారరూపీవిభు
త్వాచ్చ । సర్వత్రసర్వేంద్రియాణాం । న
చాసంగతం । నైవముక్తిర్నజన్మ । చిదానం
దరూప । శ్శివోహం శివోహం తాత్ప
ర్యమనగా ఈజగత్సృష్టికి పూర్వము పర
బ్రహ్మమైననేను దేహేంద్రియప్రాణాంతఃకర
ణంబులులేనివాఁడనై అఖండసచ్చిదానంద సము
ద్రమై నిర్వికల్ప నిస్సంకల్పస్థితియందుండునదని
యర్థము. అట్లుసచ్చిదానందస్వరూపమై వెల
యుచున్న నాయందు అనాదిమూలప్రకృతి
యను చిచ్ఛక్తి అహంవృత్తి రూపమై జనించి నా
సాన్నిధ్యబలంబున ఈదేహాదిప్రపంచమును క
ల్పించుటవలన జ్ఞానాజ్ఞానరహితమైన నేను చి
దాకాశస్వరూపమై ప్రతిశరీరములోను ఘటాకా
శమువలె చిక్కుబడుచున్నాఁడను. అట్టిమాయా

కల్పితమైన స్థూల సూక్ష్మదేహంబులలో పర మాకాశమైయున్న నన్ను నాసంకల్పశక్తి ఆవరణవిక్షేపరూపమై ఇచ్ఛలేనివానికి విషయేచ్ఛయును జ్ఞానములేనివానికి విషయజ్ఞానమును అనుభవములేనివానికి విషయానుభవమును కలిగించి నాస్వరూపస్మృతిని మఱపించి దేహమునేనని తోపించుచున్నది. అందువలన నిర్వికారపరబ్రహ్మమైన నాకు జననమరణజీవభ్రాంతి సంభవించుచున్నది. అట్లుసంభవించిన అజ్ఞానజీవభ్రాంతి ఇట్లు బ్రహ్మవిద్యాప్రభావమువలన నివర్తించునదే మోక్షసామ్రాజ్యము. ఇట్లుపరబ్రహ్మమైన నేను ఘటాకాశమువలె ప్రతిశరీరములో నంటియుండి దేనినంటకుండినను నాసంకల్పశక్తియైన అహంవృత్తితోగూడి। పరాపశ్యంతి। మధ్యమవైఖరీ వాక్కులచే శబ్దబ్రహ్మమై నేను నేనని పలుకుచున్నాను. ఇట్లునేనని పలుకుచున్నవస్తువును విచారించిన నిశ్శబ్దబ్రహ్మమైన నాయందు సంకల్పశక్తివలన వాగింద్రియద్వారా నేననుశబ్దము పలుకుచున్నదిగాని జడమైన దేహములేకున్నను అహంశక్తియైన సంకల్పము

లేకున్నను నేనను శబ్దమేకలుగనేరదు అందు ను సుషుప్తియే నిదర్శనము గనుక నిర్గుణబ్రహ్మమైన నేనుండుటచేతనే జడంబులైన బుద్ధీంద్రియంబులు చలించుచున్నవిగాని సర్వేంద్రియములకు సాక్షియైన నేనెప్పుడును చలించుటలేను జాగ్రన్నిద్రలే జనన మరణంబులై ప్రతిదినము సృష్టిప్రళయంబులు నాయందు నాసంకల్పశక్తి వలన గలుగుచున్నను క్షణప్రళయము మొదలు తనుప్రళయము వరకు సర్వసాక్షినై నేనొక్కడనే నిలిచియున్నాను. కాబట్టి నాసంకల్పశక్తియైన మూలప్రకృతియే జగద్రూపమై జనించునది జీవించునది చలించునది గ్రహించునది అనుభవించునది కృశించునది నశించునదిగాని పరమాకాశస్వరూపంబయిన నేనేమియును ఎప్పుడునుచేయుటలేదు దేనినిపొందుటలేదు. అన్నిటిని నేనెరుగుచున్నాడనుగాని నన్నదియునెఱుగనేరదు. సముద్రతరంగములవలె సర్వము నాయందు జనించి లయించుచున్నది. గాని నేనెప్పుడును జనించువాడనుగాను అనంతకోటిబ్రహ్మాండములు నాయందు జనించుటవలన అఖిలాండకోటి బ్ర

బ్రహ్మాండనాయకుడని వేదంబులుపరబ్రహ్మమైన నన్నుస్తుతింపుచున్నవిగాని వేదంబులునన్నెరుగనేరవు నన్నెరుంగునది నేనే సర్వము నెరిగినవాడను నేనే పరబ్రహ్మమైన నాకంటె మాయగాని మాయాకల్పిత జీవేశ్వరజగత్తులుగాని ఎప్పుడు నులేవు ఇట్లు పరబ్రహ్మవిలాసమునుగ్రహించినవాడే జీవన్ముక్తుడని తాత్పర్యము.

జీవన్ముక్తి ప్రకరణము

సమాప్తము.

గద్యము.

ఇతి శ్రీరామచంద్ర ఇష్టదేవతాప్రసాద
లబ్ధాంబుజ శ్రీలక్ష్మీనృసింహసద్గురు
ప్రబోధంబుచే శ్రీసూర్యనారా
యణశర్మచే విరచితంబును
పరబ్రహ్మవిలాసం
సంపూర్ణము.

తత్వకీర్తన - రాగము - తాళము.

తనూపమగాడె తారకబ్రహ్మము తానేజీవుండా మొగదా। జీవుడు తానై। దేవుడు తానై। జగన్నాటకము సల్పెగదా ।త।

అండపిండబ్రహ్మాండములోపల। అఖండతేజమైవిండెగదా। అఖండతేజమై అణురూపములో అంతర్యామిగ నుండెగదా ।త।

పరమపురుషుడే ప్రకృతిపురుషులై। సతిపతిక్రీడలు సల్పెగదా। సతిపతిన్యాయము సలుపుచుజీవుడు। సంసారములో జిక్కెగదా ।త।
ఆలుమగడు సంసారముజేయుచు।
ఆత్మరూపమును మరచెగదా।
ఆత్మానాత్మవివేకముగలిగిన।
జీవుడు దేవుండాయెగదా ।త।

సూత్రధారి తానొక్కడెజగమున వేషధారుడై వెలసెగదా। వేషభాషలను విసికివిసికి। దేవుడు తానని దెలసెగదా ।త।

నిర్వికారచైతన్యము। నీవని సూర్యదాసునకు దెల్పెగదా। సూర్యదాసుడె బ్రహ్మము తానై స్వప్రకాశము జెందెగదా ।త।

రెండవకీర్తన-

దేహమందేచూడరా హరి దేవుడుండున్నాడురా। తన్నుతానెఱుగంగనేర్చిన తానెదేవుండవునురా ।దే।

1 దేహిదేహము రెండురా హరి దేహియే దేవుండురా। దేహమేతాననుచుభ్రమసి। దేహిజీవుండవునురా ।దే।

2 ప్రకృతిపురుషులు రెండురా హరి పురుషుడే దేవుండురా। ప్రకృతితోడనుగూడిపురుషుడు పుట్టిగిట్టుచునుండురా ।దే।

3 వృత్తిజ్ఞప్తులు రెండురా హరి జ్ఞప్తియేదేవుండురా। వృత్తిరూపుండైన పురుషుడు। మృత్యుచేబడుచుండురా।దే।

4 శివుడుజీవుడు రెండురా హరి శివుడుదేవుండవునురా। శివుడుతానని తెలియనేరక శివుడుజీవుండవునురా ।దే।

5 ఎఱుకమఱుపులు రెండురా హరి యెఱుకయే దేవుండురా! మఱపుమాయని తెలియనేరక యెఱుకమఱచియుండురా ।దే।

శ్రీ

6 విశ్వమేతనమాయరా హరి విశ్వమయు

డైనాడురా సాక్షి కావని తెలిసినంతన న్వయం

బ్రహ్మంబవునురా ।దే।

7 నిర్వికారుడు కానురా హరి నిత్యముక్తుం

డౌనురా। సూర్యుని సుడు ముక్తినొందిన। సూ

త్రిమిదియని తెలియరా ।దే।





గురుభ్యోనమః

శ్రీరామమానసపూజ

సుతీక్ష్ణఉవాచ !

శ్లో॥ హృదయే మానసీపూజా కీదృశీవా తదప్రభో। ఉపచారైః కతివిధైః॥ పూజ్యతే రఘునందనః॥ అగస్త్య ఉవాచ ॥ రామం పద్మపలాశాక్షం। కాలాంబుదసమప్రభం, స్మితవక్త్రం సుఖాసీనం। చింతయే చ్చింతితాపహే॥ రాగాదికలుషం చిత్తం, వైరాగ్యేణ సునిర్మలం। కృత్వాధ్యాయే త్సదా రామం। భవబాధ విముక్తయే॥ ప్రాతః శుద్ధతనుర్భూత్వా। శౌచాదిభిరతంద్రితః॥ వివిక్తదేశమాశ్రిత్య। ధ్యానపూజాం సమాచరేత్॥ శుద్ధేన మనసా రామం పూజయేత్సతతంహృది। ఆవాహయామి విశ్వేశం। జానకీవల్లభం విభుం॥ కౌసల్యా తనయం విష్ణుం! శ్రీరామం ప్రకృతేఃపరం। రాజాధిరాజ రాజేంద్ర। రామచంద్ర మహీపతే। రత్న సింహాసనం తుభ్యందాస్యామి స్వీకురుప్రభో శ్రీరామాగచ్ఛ భగవన్। రఘువీరనృపోత్తమః

జానక్యా సహ రాజేంద్ర। సుస్థిరో భవ సర్వదా॥ రామచంద్ర మహేష్వాస। రావణాంతక రాఘవ। యావత్పూజాం సమాప్స్యేవ। తావత్సన్నిధౌ భవ॥ రఘునందన రాజర్షే। నమో రాజీవలోచన। రఘునందన మే దేవం, శ్రీరామాభిముఖో భవ॥ ప్రసీద జానకీనాథ। సుప్రసీద సురేశ్వర, ప్రసన్నో భవ మే రాజన్। ప్రసీద మధుసూదన॥ శరణం మే జగన్నాథ। శరణం భక్తవత్సల। వరదో భవ మే రాజన్। శరణం మే రఘూత్తమ॥ పరిపూర్ణ పరానంద। నమో రామాయ విష్ణవే। గృహాణార్ఘ్యం మయాదత్తం। కృష్ణ విష్ణో జనార్దన॥ త్రైలోక్య వ్యాపకానంత। నమస్తే రఘునాయక। పాద్యం గృహాణ రాజర్షే। నమో రాజీవలోచన॥ ఓం నమో వాసుదేవాయ। తత్వజ్ఞానస్వరూపిణే॥ మధుపర్కం గృహాణేదం॥ రాజరాజాయ తే నమః॥

ఓం నమస్సత్యాయ శుద్ధాయ। బుద్ధాయ జ్ఞానరూపిణే। గ్రహాణాచమనం నాథ। సర్వలోకైకనాయక॥ బ్రహ్మాండోదరమధ్యస్థ। తీర్థైరాయిశ్చ రఘునాయక। స్నానయిష్యామ్యహం భక్త్యా।

సంగృహాణజనార్దనా। సంతప్తకాంచనప్రఖ్యం।
పీతాంబరమిదంహరే। సంగృహాణ జగన్నాథ।
రామచంద్రనమోఽస్తుతే॥ కుంకుమాగరుకస్తూరీ।
కర్పూరోన్మిశ్రచందనం। తుభ్యందాస్యామి వి
శ్వేశ। శ్రీరామస్వీకురుష్వప్రభో॥ తులసీకుంద మం
దార। జాజీపున్నాగచంపకైః। కదంబకరవీరా
ది। కుసుమైశ్శతపత్రకైః। నీలాంబుజైర్బిల్వద
లైః పుష్పమాలైశ్చరాఘవ। పూజయిష్యా
మ్యహంభక్త్యా। సంగృహాణమహేశ్వర॥ వనస్ప
తిరసైర్దివ్యైః। గంధాఢ్యైస్సుమనోహరైః।
రామచంద్ర మహీపాల। ధూపోఽయంప్రతిగృ
హ్యతాం॥ జ్యోతిషాంపతయే తుభ్యం। నమోరా
మాయశార్ఙ్గిణే। గృహాణ దీపకంరాజన్। త్రి
యిలోక్యతిమిరాపహం॥ ఇదందివ్యాన్నమమృతం।
రసైష్షడ్భిస్సమన్వితం। శ్రీరామరామరాజేంద్ర
నైవేద్యంప్రతిగృహ్యతాం। నాగవల్లీ దళై
ర్యుక్తం। పూగీఫల సమన్వితం। తాంబూ
లం గృహ్యతాంరామ। కర్పూరాదిసువాసితం।
రాజేంద్రరామసర్వజ్ఞ। రఘువీరనృపోత్తమ।
నృత్తగీతాదివాద్యైశ్చ। పురాణపఠనాదిభిః।

రాజోపచారై రఖిలై । సంతుష్టో భవ రాఘవ ॥
నమస్తే జానకీనాథ । రామచంద్ర నమోస్తుతే ॥
ఓం నమో భగవతే శ్రీ । రామాయ పరమా
త్మనే । సర్వభూతాంతరస్థాయ । ససీతాయన
మో నమః ॥ ఓం నమో భగవతే శ్రీ । రా
మచంద్రాయ వేధసే । సర్వవేదాంత వేద్యాయ ।
ససీతాయ నమో నమః ॥ ఓం నమో భగవతే । వి
ష్ణవే పరమాత్మనే । పరాత్పరాయ రామాయ । స
సీతాయ నమో నమః ॥ ఓం నమో భగవతే
శ్రీ రామాయామిత తేజసే । బ్రహ్మానందైక రూ
పాయ । ససీతాయ నమో నమః ॥ పూర్ణానందైక
రూపేణ । గృహాణార్ఘ్యం నమోస్తుతే । మం
గళార్థం మహీపాల । నీరాజనమిదం హరే ।
సంగృహాణ జగన్నాథ రామచంద్ర మహీపతే ॥
విశుద్ధజ్ఞానరూపాయ । నమో రామాయ శార్ఙ్గిణే ।
అంతఃకరణసంసిద్ధిం । దేహి మే రఘువల్లభ ॥ కృష్ణా
య వాసుదేవాయ । హరయే పరమాత్మనే । ప్రణ
త క్లేశనాశాయ । గోవిందాయ నమో నమః ॥
ఇతి శ్రీ బ్రహ్మాండపురాణే శ్రీరామమానసపూ
జా శ్రీకృష్ణార్పణమస్తు.

శుకరంభసంవాదము.

శ్లో॥ రంభోవాచ:— సుగంధైస్సుపుష్పై స్సుశయ్యా సుకాంతా। వసంతే ఋతుః పూర్ణిమా పూర్ణచంద్రః। యదా నాస్తి పుంస్త్వం నరస్యైవ భూతం। తతః కిం తతః కిం తతః కిం తతః కిం॥

తా॥ అనగా లోకంబున మానవజన్మము లభించినందుకు పురుషుడు వసంతఋతుకాలంబున సంపూర్ణ చంద్రోదయ సమయంబున సుగంధ పుష్పశయ్యాతల్పంబున అత్యంత సౌందర్యకామినీసంభోగంబు చేసి రతిక్రీడాసుఖంబనుభవింపకున్నవాని పురుషత్వము నిరర్థకమని వరబ్రహ్మశక్తియైన మాయారూప కామినీ రూపంబై శుకయోగిసాన్నిధ్యంబున కేతెంచి అతనిని మోహింపచేసి భంగపరచుటకై ఇట్లు పలుకుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ శుకోవాచ:— మహాశయ్యా పృథ్వీ విపుల ముపధానం భుజలతా। వితానంచాకాశం వ్యజన మనుకూలోయమనిలః। శరచ్చంద్రో

దీపః విరతివనితా సంగమూదితా । సుఖశ్శాంత
శ్శ్రీతె మునిరతనుభూతి [illegible]॥

తా॥ అనగా లోకంబున [illegible] మమానవ
జన్మమెత్తిన [illegible] యీ భూలోకమును
పుష్పశయ్యగాను, [illegible] వీతాం
బరముగాను, మహా [illegible]గాను,
మలయమారుతము [illegible]గాను, సంపూ
ర్ణచంద్రుని దీపముగాను, జ్ఞానశక్తి [illegible]యు
క్తంబైనముక్తి కాంతను సంభోగ స్త్రీగా
ను సంగ్రహించు [illegible], అఖండ మండలాధి
పతివలె అశరీస్కుడై [illegible] సుఖంబనుభవిం
చి పరమశాంతిని [illegible]
మాయకామినీసంభోగము [illegible] బ్రి
హ్మనిష్టుండైన శుకయోగి రంభను జూచి
యిట్లు ప్రత్యుత్తర మిచ్చుచున్నాడని తాత్ప
ర్యము॥

౩. శ్లో॥ సుభూవం శరీరం నవీనం కళత్రం ।
వశశ్చారుచిత్రం ధనం మేరుతుల్యం హారేరం
ఘ్రియుగ్మే మన శ్చేదలగ్నం । తతఃకిం తతఃకిం
తతఃకిం తతఃకిమ్॥ తా॥ అనగా లోకంబున

పురుషునకు మన్మధునివంటి దేహమున్ను, రంభ వంటి భార్యయున్ను, కాళిదాసు వంటి కవిత్వ మున్ను, కుబేరునివంటి ధనమున్ను, కలిగ యుండినను జగద్రక్షకుడైన శ్రీహరియందు చిత్తములయింపకుండిన ఆపురుషుని జన్మము నిర ర్ధకమని తాత్పర్యము.

4. శ్లో॥ నారాయణః పంకజలోచన ప్రభుః । కేయూరహార కుండలమండితాననః । భక్త్యాస్థితో యేన సమాశ్రితో నో। వృథాగతం తస్యనరస్య జీవితం॥ 5. శ్లో॥ చతుర్భుజశ్చక్రధరో గదాయుధః। పీతాంబరః కౌస్తుభమాలయాలసన్। ధ్యానేధృతో యేన నబోధకాలే। వృథాగతం తస్య నర స్యజీవితం॥ 6. శ్లో॥ అచింత్యరూపో భగవన్ నిరంజనో। విశ్వంభరో జ్ఞానమయః పరాత్మా। విశోకితో యేన హృదిక్షణంనో। వృథాగతం తస్యనరస్యజీవితం॥ 7. శ్లో॥ విశ్వంభరో జ్ఞాన మయః పరేశో। జగన్మయోనంత గుణప్రకాశీ। ఆరాధితో యేన ధృతోనయోగే, వృథాగతం తస్యనరస్యజీవితం॥ 8. ఆనందరూపో నిజబోధ రూపో। దివ్యస్వరూపో బహునామరూపః। తపస

మాధ్యాశలితో నయేన । వృథాగతం తస్యనరస్య జీవితం॥

ఓ దేవీ! పరబ్రహ్మ శక్తివైన నీవు అనంత శక్తివై ప్రపంచమునుగల్పించి ప్రతిజీవయంత్రములోను బుద్ధిరూపవై, వృత్తిరూపవై, కామరూపవై, నిద్రారూపవై, మృత్యురూపవై, విద్యారూపవై, జగన్నాటకమాడించుచున్నావు. నీకనంత వందనములు వందనములు. మోక్షలక్ష్మివై నన్ను రక్షింపుము రక్షింపుము.

ఇట్లు శుకయోగి ప్రత్యుత్తరంబు లిచ్చిన విశ్వమోహినియైన మాయకాంత అతని బ్రహ్మజ్ఞానంబునకు మిక్కిలి సంతసించి నిర్మోహుండవైన నిన్ను వరించితినని తన కామినీరూపంబువదలి చిచ్ఛక్తిస్వరూపంబై శుకయోగీంద్రుని హృదయంబున ప్రవేశించి ముక్తికాంతయై పరబ్రహ్మముతో రమించుచున్నదని తాత్పర్యము.

ప్రకటన.

1 పరబ్రహ్మవిలాసము
2 ముక్తికాంతావిలాసము
3 జగన్నాటకవిలాసము
4 విదేహకైవల్యము
5 సీతారామాంజనేయసంవాదము
6 అనుభవదర్పణము
7 పతితపావనోపదేశము
8 [illegible]బాలబోధ

ఈ పుస్తకగ్రంథములు కలియుగములో [illegible] భక్తుల కొరకు రచియింపబడినందున [illegible] ఆస్తికులగుభక్తులకు పంపించబడును కావున [illegible] ధర్మాత్ములు ఈ పుస్తకగ్రంథములను [illegible] లగుదురుగాక. ఈపరబ్రహ్మవిలాసము దొరకు స్థలములు.

1 మహారాజశ్రీ [illegible] రాజమండ్రి.

2 మహారాజశ్రీ కట్టగంటి రామదాసు [illegible] [illegible].